క్లుప్తంగా

నారాయణపురం పీహెచ్‌సీ తనిఖీ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం అదనపు డీఎంహెచ్‌ఓ యశోద తనిఖీ చేశారు. సమయం 10 దాటినా వైద్యులు రాలేదని రోగులు ఫిర్యాదు చేయడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని వైద్యసిబ్బందికి సూచించారు.

జియో ట్యాగింగ్ పరిశీలన


జియో ట్యాగింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలింగం

భువనగిరిటౌన్ : ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే సమాచారం ఇవ్వాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం తెలిపారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల జియో ట్యాగింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ పచ్చర్ల హేమలత, వార్డు అధికారులు ఉన్నారు.

కోకా బీఆర్ ఫౌండేషన్ చైర్మన్‌కు సన్మానం


కోకా భిక్షంను సన్మానిస్తున్న గ్రామీణ వైద్యులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కమిటీ మెంబర్, కోకా బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక భిక్షం ఇటీవల ఓ స్వచ్ఛంద సంస్థ నుంచి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈమేరకు శనివారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు గనగాని నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి పురుగుల రమేష్, గౌరవ అధ్యక్షుడు ఎడ్ల యాదగిరిరెడ్డి, ప్రచార కార్యదర్శి కట్టికోల యుగేందర్, ఆర్‌ఎంపీ వైద్యులు ఎల్.రఘువర్ధన్‌రావు, బీసు మల్లేష్, సైదులు, యాదవరెడ్డి, నరహరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నాతి కృష్ణమూర్తికి సన్మానం


కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర ఖోఖో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్‌ఐ సెక్రెటరీ దశరథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. వెంకట్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, జెట్ట రవీందర్, మహేష్, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు దొంతరబోయి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గుండెగాని కిరణ్, గడ్డం సతీష్, క్రీడా కార్యదర్శి మాద నరేష్, నాయకులు పాశం అనంతరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. ఈమేరకు శనివారం వలిగొండలో తహసీల్దార్ దశరథకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం లోతుకుంటలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పాక పెంటయ్య, అధ్యక్షుడిగా చిల్కమర్రి వీరాచారి, ఉపాధ్యక్షుడిగా వల్లపు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా షీలా శ్రావణి, సహాయ కార్యదర్శిగా రాజమణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్వరూపంగ ప్రకాష్, బర్ల పార్వతి, ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సోలమితి, అంజమ్మ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పనకబండ చౌరస్తా నుంచి రాజన్నగూడెం వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఐ మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మండల సహాయ కార్యదర్శి మల్లేష్, మోత్కూరు పట్టణ కార్యదర్శి ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి యాదగిరి ఉన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కలేనా!

- ప్రతిపాదనలు పంపించినప్పటికీ బీబీనగర్‌లో అమలుకు నోచుకోని అగ్నిమాపక కేంద్రం
- సకాలంలో అందని ఫైర్ ఇంజన్ల సేవలు


కొండమడుగులో దగ్ధమవుతున్న టైర్ల పరిశ్రమ (ఫైల్)

బీబీనగర్: పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన బీబీనగర్ మండలంలో అగ్నిమాపక కేంద్రం కరువైంది. ఇక్కడ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినప్పటికీ అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. దీంతో పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు నెలకొన్నప్పుడు నష్టాలు తప్పడం లేదు. బీబీనగర్‌లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు అటు చౌటుప్పల్, భువనగిరి, యాదగిరిగుట్ట కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో అవి సకాలంలో సంఘటనా స్థలాలకు చేరుకోకపోవడంతో నష్టం తప్పని పరిస్థితి నెలకొంది.

పరిశ్రమలకు నిలయం

హైదరాబాద్‌కు చేరువలో ఉన్న బీబీనగర్ మండలంతో పాటు పోచంపల్లి మండలాలు పరిశ్రమలకు నిలయంగా ఉన్నాయి. వాటి రక్షణకు అవసరమయ్యే అగ్నిమాపక కేంద్రాలు మాత్రం ఏర్పాటు కావడం లేదు. బీబీనగర్ మండల పరిధిలోని పట్టణంతో పాటు కొండమడుగు, నెమురగొముల, జమీలాపేట, చిన్నరావులపల్లి, గూడూరు, రాయరావు పేట తదితర గ్రామాల పరిధిలో 150కి పైగా భారీ పరిశ్రమలతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. కాని ఇక్కడ అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో జరుగుతున్న అగ్ని ప్రమాదాలతో పారిశ్రామిక వేత్తల్లో ఆందోళన నెలకొంటుంది.

ఇప్పటి వరకు జరిగిన అగ్ని ప్రమాదాలు

కొండమడుగు గ్రామ పరిధిలోని ప్రస్తుతం మూతపడిన పరిశ్రమ అయిన చందక్ పరిశ్రమలో 2013, 2022లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నాయి.

- 2022లో మంతెన డ్రగ్స్, విజయ స్పిన్నింగ్ మిల్లు, రాఘవాపురంలోని పేపర్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.
- బీబీనగర్ శ్రీయాం ల్యాబ్‌లో 2014లో రియాక్టర్ పేలి భారీ అగ్రి ప్రమాదం చోటు చేసుకుంది.
- 2010లో నెమురగొముల పరిధిలోని హర్యానా స్టీల్ పరిశ్రమలో రియాక్టర్లు పేలి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.
- 2024లో బీబీనగర్‌లోని ఓ సిమెంట్ ట్రేడర్స్‌లో, హిందుస్తాన్ పరిశ్రమ గోడౌన్‌లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని రాజాపేట మహాత్మా జ్యోతిబా పూలే బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. కిచెన్‌లో కూరగాయలు నాణ్యతగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన కూరగాయలు పంపిణీ చేసేలా కాంట్రాక్టర్‌కు సూచించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. మంచినీటి ట్యాంక్ కావాలని ప్రిన్సిపాల్ కోరగా కలెక్టర్ మిషన్ భగీరథ అధికారికి ఫోన్ చేసి ఈమేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వసతి గృహాల్లో మెనూ పాటించాలి

సంస్థాన్ నారాయణపురం: వసతి గృహాల్లో తప్పనిసరిగా మెనూ పాటించాలని అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. సంస్థాన్ నారాయణపురంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, సర్వేల్‌లోని గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన పరిశీలించారు. వసతి గృహం, గురుకులంలో వసతులపై ఆరా తీశారు. ఆయన వెంట ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నర్సింహారావు, ఎంఈఓ శ్రీనివాస్, గురుకుల ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్ ఉన్నారు.


సర్వేల్ గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

భువనగిరిటౌన్ : ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజాసంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల జీవన వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం, అన్నంపట్ల కృష్ణ, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

ఎన్నికల హామీలు అమలు చేయాలి

సంస్థాన్ నారాయణపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు హామీలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సీపీఎం మండల స్థాయి శిక్షణ తరగతులను శనివారం సంస్థాన్ నారాయణపురంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత శిక్షణ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సోమయ్య పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు దోనూరు నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, శ్రీనివాసాచారి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, పిట్ట రాములు, కేసిరెడ్డి యాదవరెడ్డి, అయితరాజు గాలయ్య, చింతకాయల నరసింహ, చాడ నరసింహ తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో వారు మాట్లాడారు. డిఫెన్స్ అకాడమీ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అనంతరం డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రాజు కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కమాండర్ శశిర కుమార్ దాస్, బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యామ మల్లేశం, ప్రముఖ బిజినెస్ కోచ్ వేణు కల్యాణ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్, డిఫెన్స్ అకాడమీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


డిఫెన్స్ అకాడమీ ఫ్రెషర్స్ డేలో పాల్గొన్న విప్ ఐలయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

మొహర్రం మత సామరస్యానికి ప్రతీక

బొమ్మలరామారం : మొహర్రం మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మొహర్రం సందర్భంగా శనివారం బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి, తూంకుంట గ్రామాల్లో చాదర్ సమర్పించి పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, నాయకులు సింగిర్తి మల్లేష్, రామిడి జంగా రెడ్డి, బోగ వెంకటేష్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, బాబుఖాన్, అజామ్, ఖాజా ఖమరొద్దీన్, అబ్బాస్, గౌస్, సబేర్, చాంద్, ఆరష్, జావేద్, ఆరిల్, మోసన్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

సహకార దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, సీఈఓ ఎరుకల రమేష్, సంఘం సభ్యులు వెంకట్‌రెడ్డి, శివకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మోత్కూరు రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు సహకార జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వరలక్ష్మి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


ఆకుపచ్చ వేషధారణలో చిన్నారులు, ఉపాధ్యాయులు

ట్రినిటీ స్కూల్‌లో గ్రీన్ డే

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్ (కిడ్స్ జోన్)లో శనివారం గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, ఉపాధ్యాయులు ఆకుపచ్చ వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు లోవకుమారి, భార్గవి, సుమలత, స్వరూప, పూజారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన గూడూరు


రాంచందర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి హైదరాబాద్‌లో ఆయనను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

బీజేపీలో చేరిక

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శేఖర్‌రెడ్డి శనివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ ఆయనకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార స్వామి పాల్గొన్నారు.

బీజేపీ విధానాలు ఎండగట్టాలి

మోత్కూరు : బీజేపీ విధానాలను ఎండగడుతూ ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల చంద్రయ్య, మత్స్య కార్మిక సంఘం నాయకులు వెండి యాదగిరి, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి ముత్తమ్మ, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను నిర్లక్ష్యం చేయొద్దు

- ఆర్డీఓ కృష్ణారెడ్డి

అడ్డగూడూరు: భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేయొద్దని ఆర్డీఓ కృష్ణారెడ్డి సూచించారు. అడ్డగూడూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను పూర్తిస్థాయిలో విచారణ చేయాలన్నారు. అనంతరం మానాయికుంటలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ శేష గిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహా రావు, సిబ్బంది తదితరులున్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

జెడ్ సర్టిఫికెట్‌తో వస్త్రోత్పత్తుల నాణ్యత మెరుగుపరుచుకోవచ్చు


సమావేశంలో మాట్లాడుతున్న వీవర్ సర్వీస్‌సెంటర్ సూపరింటెండెంట్ ప్రసాద్

భూదాన్‌పోచంపల్లి: ఎంఎస్‌ఎంఈ జెడ్ (జీరో ఎఫెక్ట్, డిఫెక్ట్) సర్టిఫికెట్‌తో చేనేత కార్మికులు తమ వస్త్రోత్పత్తుల నాణ్యతను మెరుగుచుకోవచ్చునని హైదరాబాద్‌లోని వీవర్ సర్వీస్‌సెంటర్ సూపరింటెండెంట్ ప్రసాద్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ రంజన్ ఇక్కత్ టై అండ్ డై ఆర్టిజెన్స్ వర్కర్స్ కంపనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమల సంస్థ (ఎంఎస్‌ఎంఈ) జెడ్ సర్టిఫికెట్లపై చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎంఎస్‌ఎంఈ ప్రతినిధి డాక్టర్ సీత లక్ష్మణ్ మాట్లాడుతూ.. పర్యావరణ హితమైన వస్తువులకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. శ్రీరంజన్ యూనిట్ ప్రొడ్యూసర్ ఎన్నం శివకుమార్ మాట్లాడుతూ.. సర్టిఫికెట్ పొందిన వారికి సూక్ష్మ సంస్థల ఏర్పాటుకు 80శాతం, చిన్నసంస్థలకు 60 శాతం, మధ్యస్థ సంస్థలకు 50శాతం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అంతేకాక సాంకేతిక నవీకరణకు రూ. 3లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తారని చెప్పారు. అనంతరం జెడ్ ఫెసిలేటర్‌గా ఎంపిక చేయబడిన కార్మికులకు ఆఫర్ లెటర్లు అందజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి సమర్థ్ యోజన పథకం కింద శిక్షణ పూర్తి చేసుకున్న కార్మికులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం, టై అండ్ డై అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్, భద్రావతికాలనీ అధ్యక్షుడు ఏలే శ్రీనివాస్, మహేందర్, గణేశ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

భువనగిరిటౌన్ : రాష్ట్రప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ ఆరోపించారు. శనివారం భువనగిరిలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో. ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి అన్నారు లేదంటే రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కర్తలపల్లి భవాని శంకర్, పట్టణ సహాయ కార్యదర్శు సతీష్, నాయకులు సంతోష్, అభిషేక్, కార్తీక్, తిలక్, రాంచరణ్, జశ్వంత్, ఏలేశ్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న విద్యార్థులు, నాయకులు

• నేడు మొహర్రం


త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఆదివారం నిర్వహించేందుకు షియా ముస్లింలు సిద్ధం అయ్యారు. భువనగిరిలో మాతం ప్రదర్శన నిర్వహించనున్నారు. పట్టణ కేంద్రంలో దట్టీలు, బెల్లం, పూల చాదర్ల దుకాణాలు కొనుగోళ్లతో సందడిగా మారాయి. – భువనగిరిటౌన్

సంక్షిప్త సమాచారం

➡ పింఛన్లు మంజూరు చేయాలని వినతి

చౌటుప్పల్ : పెండింగ్‌లో ఉన్న పింఛన్లును వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, యాదయ్య, మనోహర్, బ్రహ్మాచారి, కవిత, హరిబాబు, కల్యాణ్ తదితరులున్నారు.

➡ రైతులకు అందుబాటులో యూరియా

రామన్నపేట: రామన్నపేట పీఏసీఎస్‌లో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి తెలిపారు. శనివారం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పీఏసీఎస్‌లో నూతనంగా సభ్యత్వం పొందాలనుకున్న రైతులు ఈనెల 15వ తేదీలోగా పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ జీరాక్స్, రెండు పాస్‌ఫొటోలు, రూ.1150 సభ్యత్వ రుసుం కార్యాలయంలో చెల్లించి రశీదు పొందాలని తెలిపారు.

➡ ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలి

ఆలేరు: కొలనుపాకలోని ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు. శనివారం జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా వెంకటేష్, పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. వారి వెంట కనకయ్య, రవి, ప్రవీణ్, భవాని తదితరులురు.

➡ పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

బొమ్మలరామారం: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్యా రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధరావత్ జగన్ నాయక్, మండల అధ్యక్షుడు వెంకటేష్, జస్వంత్, రాకేష్, సంపత్, అరుణ్, అఖిల్, మహేందర్, విష్ణు, నవీన్, వినయ్ పాల్గొన్నారు.

➡ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్: ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆలేరులో తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కనకయ్య, పరుశరాములు, రవి, స్వామి, శ్రీనివాసరాజు ఉన్నారు.

➡ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

గుండాల : గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం గుండాల మండలంలోని రామారం గ్రామంలో గీత కార్మికుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బెల్లంకొండ మల్లయ్య గౌడ్, దశరథ గౌడ్, రాములు, స్వామి గౌడ్, నర్సయ్య గౌడ్, తీగల సతీష్ గౌడ్, మల్లయ్య గౌడ్, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

➡ వ్యవసాయ గుర్తింపు కార్డుల నమోదు

యాదగిరిగుట్ట రూరల్: రైతులు వ్యవసాయ గుర్తింపు కార్డుల కోసం నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి సుధారాణి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన ఫార్మర్ రిజిస్ట్రీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రణయ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

➡ అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలి

రామన్నపేట: అర్హులైన వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. శనివారం ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో రామన్నపేట తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వారిలో మండల అధ్యక్షుడు గిరుకల లింగస్వామి, నాగు నర్సింహ, పున్న శ్రీధర్, జినుక లావణ్య, మోటె రాజు ఉన్నారు.

➡ ఆర్థికసాయం అందజేత

రామన్నపేట: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బద్దుల రాజు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబానికి అదేగ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు కూనూరు సాయి కుమార్ శనివారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. రాజు మృతదేహానికి నివాళులర్పించారు.

➡ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

వలిగొండ : యాదవ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా నియామకమైన ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యాద మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వెంకట్ నర్సయ్య యాదవ్ పాల్గొన్నారు.

➡ కుక్కల దాడిలో లేగ దూడ మృతి

గుండాల : మండలంలోని రామారం గ్రామంలో శుక్రవారం రాత్రి వీధి కుక్కలు దాడి చేయడంతో లేగ దూడతో పాటు 30 నాటు కోళ్లు మృతి చెందాయి. గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ తన వ్యవసాయ బావి వద్ద ఆవులతో పాటు లేగ దూడను కట్టేసాడు. వీధి కుక్కలు దాడి చేయడంతో దూడ, నాటుకోళ్లు మృతిచెందాయి. సుమారు రూ.30 వేల ఆస్తినష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థికి సన్మానం

ఆలేరు: ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థిని సుమయ్య బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. ఆలేరు పట్టణంలోని భరత్‌నగర్‌కు చెందిన ఎండీ.జహంగీర్, షామీమాబేగం దంపతుల కుమార్తె అయిన సుమయ్య 2024–25 విద్యా సంవత్సరానికిగాను పదో తరగతిలో 542మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఈమె తండ్రి కారు డ్రైవర్‌గా చేస్తున్నాడు. తల్లి గృహిణి. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో సుమయ్య బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థినిని సన్మానించారు. హెచ్‌ఎం రూ.2వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.


విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న పాఠశాల హెచ్‌ఎం దాసరి మంజుల

మోడల్ స్కూల్ విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక

బొమ్మలరామారం: మండలంలోని మల్యాలలో గల మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి మజ్జిగ ఉద్భవ్ సాయి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఎమీమా శనివారం తెలిపారు. మోడల్ స్కూల్ అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

వివేకానంద యువజన సంఘం కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని వివేకానంద యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గునిగంటి మల్లేశంగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా అంకం యాదగిరి, ఉపాధ్యక్షుడిగా జోగు బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా రేగొండ శ్రీశైలం, సహాయకార్యదర్శిగా బత్తుల బాలాజీ, కోశాధికారిగా చెడుదూపు జానకిరాములు, క్రీడలు, సాంస్కృతికకార్యదర్శిగా గోశిక శివకుమార్, గౌరవసభ్యులుగా భోగ రఘు, అంకం మురళి, వంగూరి పెంటయ్య, చేరాల చిన్న నర్సింహ, చేరాల ప్రకాశ్‌తోపాటు కార్యవర్గ సభ్యులుగా చంద్రం, సత్యనారాయణ, ప్రభాకరాచారి, వంగూరి అంజయ్య, వీరనారాయణ, బ్రహ్మచారి, వీరేశం, రామచంద్రం, శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.